ఆంధ్రభూమి వినోదాన్యాసంతో

ఆదివారం 22-10-1967

సీరియల్ . నవల

చరణాంజలి

(గతవారం తరువాయి)

సుజా ఊరు చేరేస్పటికి రాఘవరావు పరమపదించాడు. సుజా బండి దిగేస్పటికి పావిట్లో శవాన్ని తుది ప్రయాణానికి తయారు చేస్తున్నారు. సీత పరుగున పోయి సుజాని కౌగిలించుకొని బావురుమన్నది. పిరిద్దరిని చూచేస్పటికి అక్కడ ఉన్నవారికి మనస్సు నలిగిపోయింది. మరో నలుగురు స్త్రీలు వచ్చి సుజాని ఇంట్లోకి తీసుకెళ్ళారు'జీతగాడు బండిలోనిసామాన్లన్నిఇంట్లోకితెచ్చాడు.

పడుపులు, శోకాలు...హృదయ విదారకమైన దృశ్యాన్ని సుజా అయోమయంగా చూస్తూ కూలబడింది. కని పెంచిన తండ్రి-అళరి చూపు కూడా అందలేదు తనతో వచ్చి ఉండమన్నా ఆ ముదుపలి మాట వినలేదు!...ఎంతో గారాబంగా పెంచాడు! పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు ఏ వ్యక్తి యందు గౌరవం మర్యాద. ఉంచి మంచి చెడులు గురించి ఆలోచించేవారో ఆ వ్యక్తి చనిపోయిన క్షణం మంచి పీలైనంత త్వరగా శ్మశానానికి చేర్చే ప్రయత్నంలో నిమగ్నులై ఉన్నారు! ఆశ్చర్యంగా ఉంటుంది! ప్రతి వ్యక్తికీ [illegible] ఈ ప్రయాణ చేయక తప్పదని-ఈ ప్రయాణం ఏవరికి వారు చెయ్యాల్సిందే కానిమరో వ్యక్తి సహాయంలభించదని-అసలు ఈ ఈ చావు పుట్టుకలు సహజం అని-అన్నీ తెలుసూ కానీ చాలామందికి తెలియదు ఏందుకు ఏడుస్తారో-ఏడిపించేదేమిటో! "సుజా...నాన్నని తీసుకెళ్ళుతున్నారు..." అన్నది సీత సమ్మర్లో నుండి లోపలికివస్తూ. ఒక గంటలో సుజా పావిట్లోకి వెళ్ళింది. నలుగురు పాడెనెత్తి నడక సాగించటానికి అడుగులు ముందు వేసారుకకుమూసుకొని 'నాన్నా' అంది సుజా. అంతేఇక ఏడుపు రాలేదు. ఇంట్లో కెళ్ళి పోయింది.

రాఘవయ్య పోయి పదిహేనురోజులైంది. కర్మకాండ అంతాపూర్తిగానే దగ్గర బంధువులు, దూరపు బంధువులు తమ స్వగృహాలకి చేరుకొన్నారు. సీత సత్యం సుజా-వాళ్ళ వినతల్లి వెధవ రాలు మిగిలి ఉన్నారు.ఊళ్ళో కరణంగారు. రాఘవయ్యగారి చిన్నా నాటి మిత్రుడు సుందరం రోజుకొక సారి అన్నా వచ్చిపోతున్నారు! పూరి కొంప, రెండెకరాల భూమి, అడుగు పొడుగునా మిగిలిన రెండు మూడు వందల రూపాయల విషయం ఎలా తెల్పాలా అని సత్యం ఆలోచిస్తూన్నాడు కర్మ వగైరాల క్రింద రొక్కంలో ఖర్చుచూపించాడు. వాళ్ళ దగ్గరా వీళ్ళదగ్గర రాఘవయ్యచేసిన అప్పుల జాబితాను తయారు చేశాడు. కరణం రాత్రి భోజనాలనంతరం ఆరుగురుమీద కరణం, సత్యం, సుందరం ఊళ్ళోనుంచి యిద్దరు పెద్దమనుష్యులుచేత చర్చలు ప్రారంభించారు. సీత వీధి గుమ్మంద్గర గడప ప్రక్కగా చతికిలబడింది. అడపాదడపా ఏదో ముక్క విసురుతూవుంది సీత ఆ పనులూ ఈ పనులూ ముగించుకొని సుజాత సీత ప్రక్కగా వచ్చి కూర్చుంది. పొలాలు, ఇలు అప్పులు గురించి మాట్లాడే మాటలు సుజాత చెవిన పడటంలేదు! ఇంతకీ ఈ వ్యవహారాలు ఇలా వుండగా సుజాత పెళ్ళి ఎప్పుడు చెయ్యదలుచుకొన్నారు అన్నాడు కరణం. సత్యం సుజాతవైపు చూసి చిరునవ్వు నవ్వాడు. సుజా ఏమీ గమనించలేదు. "సుజా నిన్నే నీ పెళ్ళి విషయం" అన్నది సీత సుజాబుజంతట్టి "నిన్నే నీ పెళ్ళి విషయమే అడుగుతోంది అన్నది. ఆలోచనల తెరలనుంచి మేల్కొని" పెళ్ళా...నాన్న పోయి పట్టమని పదిహేను రోజులైనా కాలేదు అప్పుడే పెళ్ళి విషయమా ... అయినా నేను ఇంకా నిర్ణయించుకోలేదు. అన్నది.

పోయిన వాళ్ళు తిరిగొస్తారు తమ కికా... ఏ విషయానికి ఆ విషయమే ఏదో మంచి సంబంధం చూసి చెయ్యాల్సిందే" అన్నాడు కరణం

"అవును...వాళ్ళ అక్కయ్యా బావ నిర్ణయించాలి అన్నారొకరు.

"ఏం చెస్తాం నేనప్పటినుండీ చెప్తూన్నాను. యిప్పుడు పెళ్ళిచేసుకోవటమే మంచిది. ఒక్కర్తె హైదరాబాద్‌లో ఉండి ఏం చేస్తూంది?

"ఒక్కర్తె అక్కడ హైదరాబాద్ ఎవరూ లేకుండా ఉండటం వాకూ యిష్టంలేదు. విశాఖ రమ్మని వెనెప్పుడో చెప్పాను.

"అవును నిజమే ఒక్కర్తె అక్కడ ఉండటం దేనికి మ్మా...విశాఖ వెళ్ళకూడదూ! అన్నాడు కరణం.

ఆలోచిస్తాను...యిప్పుడు ఏం చెయ్యటానికి వాకు తోచటంలేదు. అని లేచింది. సుజా

"ఇంతకీ ఆ పోలం ఇల్లు సంగతి

"మీరు ఆలోచించి ఏదిమంచిదనిపిస్తే

భరణి

అది చెయ్యండి కరణంగారు! అని వెళ్లింది పోయి. ఇంటిని గురించి చాలా సేపుచర్చ జరిగింది. పోలంఅమ్మకానికి పెట్టివచ్చిన పైకం సీతకి సుజాతకి సమంగా పంచాలని నిర్ణయించారు. ఇల్లు అద్దెకిచ్చి-ఆ వచ్చిన అద్దెను చెరిసగం పంచుకోవాలని నిర్ణయించారు. అమ్మకానే పక్షంలో యిద్దరికి ఒప్పందం మీదనే అమ్మబడాలి అన్నారు. ఈ చర్చలు పూర్తిచేసి నిర్ణయాలకి వచ్చేస్పటికి బాగా ప్రొద్దు పోయింది. సీత ఇంట్లోకి వెళ్ళింది. సత్యం అందరినీ సాగనంపి వసారాలో మంచం మీదనడుంవాల్చాడు.మల్లెపువ్వువస్త్రం లాగా వుంది వెన్నెల వజ్రాలు వెదజల్లినట్టుగా మెరుస్తూన్నాయి చుక్కలు. ఏవో-ఆలోచనలు అర్థం పర్థం లేకుండా జనిస్తూన్నాయి. సుజా - సుజా-పెళ్ళి విషయం రాగానే లేచి కూర్చున్నాడు. అటూ యిటూ పరికించాడు. అంతా నిశబ్దంగా వుంది. అంతా నిద్రపోతూన్నారు, తువ్వాల బుజాన వేసుకొని పెరట్లో కెళ్ళాడు. సుజా అరటి చెట్ల నీడలో మంచం వేసుకొని పడుకొంది. "సుజా...సుజా..." అని పిలిచాడు. ఉలిక్కిపడి లేచింది. సత్యాన్ని చూడగానే లేచి నిలుచుంది. "అలా కంగారు పడతావేం? నేను.....ఫరవాలేదు ఇలా కూర్చో".....అటూ..... తాను మంచం మీద కూర్చున్నాడు. సుజా కాస్త దూరంగా జరిగింది. 'సుజా ...' అన్నాడు ఆ పిలుపులో మాధుర్యం-మార్గవం - రెండూ సంతరించుకొంది.

"ఊ..."

"మీ రమణమూర్తి యింకా వస్తూన్నాడా"

"ఊ..."

"మధు ... నిన్ను కలిపాడా..."

"సత్యం మొహంలోకి చూసింది. ఒక్కసారి మాత్రం థియేటర్ లో కలిసాడు అంతే..."

"నువ్వూ...ఆ రమణమూర్తి తరచు కలిసి తిరుగుతూ వుంటారుటగా"

"అవును"

"ఇంటికి కూడావస్తూవుంటారుటగా"

"ఊ"

"వాడు నిన్ను ఎప్పుడో మోసం చేస్తాడు"

"లేదు...వారు అలా చెయ్యరు"

"ఏమిటా ధీమా"

"విశ్వాసం"

"మోసం చేస్తే..."

"సా ఖర్మ..."

"వాడి తప్పుకాదా?"

"లేదు..."

...చక్కటి నవ్వాడు...

"అవుతే నిన్ను పెళ్ళిచేసుకోటాడా"

"తప్పకుండా"

"మరి ఆ విషయం ఇంకా ఆ పెద్ద మనుష్యుల ఎదుట చెప్పలేదేం?"

"వాకు అవసరం అని తోచలేదు"

"మాటలు బాగా నేర్చావు"

సుజా మాట్లాడలేదు.

"రమణమూర్తి కాక ఇంకా బాయ్ ఫ్రెండ్స్ లేరా ?"

"మీ ఉద్దేశ్యం ఏమిటి ?"

"ఆఫీసుల్లో పనిచేసే స్త్రీలందరికీ కనీసం ఇద్దరు ముగ్గురు బాయ్ ఫ్రెండ్స్ ఉండటం సహజం...వారితో కొంత కాలం పాటు జీవితం గడపటం-చాని తరువాత వాళ్ళు వదిలెయ్యటం-ఆ స్త్రీలకి పెళ్ళిళ్ళు కాకపోవటం....."

"నాన్ సెన్స్.....మీ అనుభవం... మీ బుద్ధులు...ఉండే వ్యక్తులు చాలా మంది ఉండొచ్చు-కాన నీతి నిజాయితీ కల వ్యక్తులూ లేక పోలేదు ....."

"ఊ.....నీతి... నిజాయితీ..... నీలాంటి అందమైన అమ్మాయికి కూడా వా....."

"ఛీ.....ఇంతచేపూ మీరు మా అక్కయ్య భర్త అని ఊరుకొన్నాను."

"ఏం చేస్తావేం? అంటూ సుజా చెయ్యి పట్టుకొన్నాడు.

"నన్ను వదలండి.....వదలండి..."

"కానేపు నన్నే మీ రమణమూర్తి అనుకోరాదు....."

"ఛీ...ఛీ...మీకూ ఆయనకే పోలికా... సత్యం. సుజా వెనుగులాడుతుంటే.....సీత గోలచేస్తూన్న పిలుల్ని తరుముకొంటూ పెరట్లోకి రావట చూచి సత్యం సావిట్లోకి పారిపోయాడు. సుజా మంచంమీద పడుకొని దిండులో తలదూర్చి ఓపికఉన్నంత వరకూ కన్నీరు కార్చింది.

రాత్రి) జరిగిన సంఘటన సుజానుకలవర పరచింది. ఏమిటీ ఈ మగవాళ్ళనైజం? ప్రతివాడి మనస్తత్వం ఒక్కటేనే? ఒంటరిగా స్త్రీ అందులో కాస్త అందంగా కనిపిస్తే పిచ్చెత్తుతుందా? బస్సు స్టాండ్ లోనుంచుంటే మొహంలో మొహం పెట్టి చూస్తారు, బస్సులో ఎక్కేప్పుడు రష్ లేకపోయినా ప్రోసుకొని ఎక్కుతారు. అవసరానికి పరాయి వాడ్ని పలుకరించినా దొరవ చేసుకొని స్నేహానికి ప్రయత్నిస్తాడు. స్నేహంచేస్తే ఆధూయిత్వానికి ఏదో క్షణ లో ఉప్రకమిస్తాడు? 'నెక్సు'... కారణం అని ఒకరంటే మరొకరు సరదా అంటారు ఏమిటీ ఇదంతా! ఆఫీసులో పని చేసే స్త్రీల చుట్టూ తప్పక కొన్ని కథలుంటాయి. అన్నిటియొక్క తాత్పర్యం ఒక్కటే? మొహం కడుక్కొని స్తంభానికి ఆనుకొని ఆలోచిస్తూ కూర్చుంది సుజా. 'సుజా ఇంకా కాఫీ తాగకుండా ఏమిటీ ఆలోచిస్తున్నావు' అంది సీత డెల్లలకి కాఫీ అందిస్తూ "అక్కయ్య నేను సాయింత్రం వెళ్ళిపోతున్నాను" అంది కాఫీ సిప్ చేస్తూ...

"వెళ్ళుతున్నావా ... ఏం ... అంత తొందర?

"వెళ్ళాలి లేపటితో సెలవు అయిపోతుంది

"మరి...యిక్కడవ్యవహారాలు..."

"నువ్వూ...బావగారూ ఆలోచించి మీ యిష్టం వచ్చినట్టు చెయ్యండి నేనేం అభ్యంతరం చెప్పను" అంది కాఫీ కప్పు సీతకి యిస్తూ

"ఏదే...నీ యిష్టం... నీ పెళ్ళి విషయం కూడా తేల్చద్దూ?

"ఆఫుడియ వచ్చినప్పుడు అదే జరుగుతుంది'

"అయినా ప్రయత్నం ఉండొద్దు"

"ప్రయత్నానికి అయినా కాలం కలసి రావాలిగా"

"ఏమో బాబు...నీతో నేనువాదించలేనుసత్యానికి సుజా ప్రయాణం సంగతి తెలిసినా మరో రెండురోజుల పాటుఉండమని చెప్పటానికి సాహసం చాల్లేదు సాయంత్రానికి సుజా పెట్టే బేడ సర్దుకొని బయలు దేరింది. "సుజా నీవొక్కత్తే వెళ్లుతావా ? మీ బావగారిని కూడా పంపేదా?' అంది సీత సుజా బండి

(మిగతా 4వ పేజీలో)

దీపం వెలుగలేదు

మౌనంగా చెలుగొందుచున్నాడు తన అరుణారుణ కిరణ కాంతులతో ప్రకృతిని రాగ రంజిత మొనరుస్తున్నాడు. పిల్లవాని కేరింతలకు మల్లే, సముద్రపు పుటలలు ఎగిసి పడుతున్నాయి.

"మధూ! మరి నీ మాటేమిటి? తిరిగి ప్రశ్నించింది. జయ.

"జయా! నాకేమి పెద్ద ఆశయాలూ ఆదర్శాలూ లేవు. ఇక యింతటితో చదువుకు స్వస్తి చెప్పవలసి దే. నా పరిస్థితి అంతా నీకు తెలుసు. ఏదో ఒక ఉద్యోగం చూసుకొని, చెల్లికి పెళ్ళిచేసి

మల్లం సంజీవరెడ్డి

అమ్మా నేనూ ఎక్కడో అక్కడ కాలం గడపాలి," జవాబిచ్చాడు. మధు.

"మధూ ! యింటి కెప్పుడెళుతున్నావు?" ఆతృతగా ప్రశ్నించింది జయ.

"రేపెళ్ళామనుకుంటున్నాను. జయా! కాని, వెళ్ళడానికి మనసొప్పడంలేదు. మూడేళ్ళ స్నేహగాఢతకు యిక్కడితో ఫుల్ స్టాప్. ఇక, యిక్కడినుండి క్రొత్త అధ్యాయం ప్రారంభం. ఎవరెవరి జీవిత మార్గాలు ఏ విధంగా ఉండాయో.....!" మధు కంఠం రుద్ధ మయింది. ఇక మాట్లాడలేక, తలవంచుకొని ముని వేళ్ళతో యిసుక పై పిచ్చిగీతలు గీస్తున్నాడు.

"మధూ!" పిలిచింది జయ. మధు తలెత్తి జయవంక చూశాడు. జయ సజల నయనాలతో మధు కళ్ళల్లోకి దీనంగా చూసింది

"జయా!" అంటూ, నిస్సహాయ దృక్కులతో, జయ కళ్ళల్లోకి చూశాడు మధు.

"అంతే నంటావా మధూ! ఈ మూడేళ్ళ స్నేహానికి చివరి అధ్యాయ మిదేనా? మన జీవిత మార్గాలు వేరుగా పయనించవలసిందేనా?"దీనంగా ప్రశ్నించింది జయ.

"జీవిత మార్గాలు భిన్నమైనవి జయా! కొందరి మార్గాలు పోను పోనూ చివరికి కలుస్తాయి. మరి కొందరివి, ఎన్నటికిని కలుసుకోని సమాంతం రేఖల్లా ప్రయాణిస్తవి. అవి వారి వారి పూర్వజన్మ సుకృతాలు జయా!"

"అయితే. మన జీవిత మార్గాలు సమాంతర రేఖల్లోనే ప్రయాణించ వలసిందేనా, మధూ" రెండు మూడు కన్నీటి బిందువులు జయ చెక్కిళ్ళను తడిపాయి.

"అప్పుడు జయా! మార్గాలు కలవడానికి, అనువైన పరిస్థితులు కొన్నుంటాయి. వాటిని మన సంఘం ఎన్నడో నిర్ణయించింది. వాటిని అధిగమించలేము జయా!" నీవు కలవారి బిడ్డవు నేనుకటిక దరిద్రుణ్ని. నిన్ను, నీతల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. నాకు తల్లైనా తండ్రైనా అమ్మ. నేను నిరర్థకుణ్ని జయా.....నీకాపాడుకు నేను తగను. .....జయా.....నేనుతగను....." గొంతు జీరబోయింది. మాటలు పెగలడం లేదు.

"అంతే నంటావా మధూ. సంఘం సంఘ మంటావు. సంఘం మానవ నిర్మితమైనదే కదా! డబ్బున్నవాళ్ళకి తాహతు. సమాజంలో గౌరవం, హోదా. అంతేకదూ? మధు తా, మానవత్వం అవసరం లేదు కదూ? సంఘానికి." ఆవేశంగా ప్రశ్నించింది జయ.

"డబ్బుంటేనే అన్నీ అలవడుతాయి. జయా! డబ్బుతోనే అనురాగం ఆప్యాయతా, ఆదరణ. చివరికి డబ్బుతోనే మానవత్వం.....!"

"చాలు మధూ.....చాలు..... డబ్బుతో హృదయాన్ని కొనవచ్చునంటావు? డబ్బుంటేనే ప్రేమించ వచ్చునంటావు?' బాధగా అడిగింది జయ.

"నా ఉద్దేశ్యం అదికాదు. మన పరిస్థితుల్ని. పరిసరాల్నికూడా ఆలోచించాలి. అనవసరమైన ఆవేశాలు, అనర్థాలకు దారితీస్తాయి. ఏదైనా చేయబోయేముందు మనశక్తి సామర్థ్యాల్ని పరిస్థితుల్ని సునిశితంగా ఆలోచించాలి. చదువుకున్నంత మాత్రాన పరిపోదు జయా! యూనివర్సిటీ డిగ్రీలు వీటి ముందు ఏమి ఉపయోగపడవు. వీటిని ఆలోచించడానికి లౌకిక జ్ఞానం అవసరం".

"ఆనందానికి, అంతస్తులక్కర్లేదనుకుంటాను!'

"నిజమే జయా! కాని ఆనందానికి అవధులున్నాయి. నీరుపేదలు అంబలి అవధిగా ఆనందిస్తారు. కాని, ధనికులు అంబలి త్రాగనూలేరు; ఆనందించనూ లేదు! పేదలకు మేడలు, మిద్దెలు అవసరంలేవు. పంచభక్ష పరమాన్నాలక్కరలేదు. వారు కలలోకూడా వాటిని కోరరు".

"ఆనర్థ శ్రీమంతుల కానందం అవసరం లేదంటావు?"

"ఆ విధంగా అనుకోకు జయ! వారు అనుభవించే ఆనందాలు లేవు. వారు తాత్కాలిక శారీరక సౌఖ్యానికిచ్చే ప్రాధాన్యత మానసికానందాని కివ్వకపోవటమే ననిపిస్తుంది.

"నీవు ఉద్దేశ్యించే ..... వారికి విద్యుయం లేదంటావు? వారు ప్రేమించలేరంటావు?'

"నీవు తప్పర్థం తీసుకుంటున్నావు. వారికి విద్యుయం లేదనను; వారు ప్రేమించలేరనను కాని వారనుసరించే మార్గాలు వేరు. ఏ విషయాలైనా సమంగానూ చేసే రక్తికడతాయి. అదే ప్రకృతిలోనున్న రహస్యం జయ.

"ప్రేమనూ సమాధిత్వం కావాలా

(మిగతా 4వ పేజీలో)

మీకోసం

పదిమందిలో విందుబల్ల
ముందుకూర్చొని
తామే మహా కొమ్ములు తిరిగినవాళ్ళ
మనుకొని
ఆడంబరంగా మాట్లాడే వాళ్ళ టే
గిట్టదు నాకు
అందుకే అతయంగా మధువు నింపిన
యీ కొమ్మును
నెలవంకలా మీ కోసమని
పైకెత్తుతున్నాను,
పాదుపాదుకో పందిరేసి,

రసూల్ గమ్జతోవ్

ద్రాక్షతోటే విరగ్గాసి
మధ్యాహ్న మహాఖాండ లో
ఆనందం పొంగొచ్చేవరకూ
మనసారా మరగ్గాచి మనకని
యిచ్చిన దీ కానుక
కైపుగా, కెపులే కరగబోసిన
అప్సరతము.
మనల్ని ఎప్పుడూ కనిపెడుతుండే
సూర్యదేవుణ్ణి
సూర్యరశ్మి చూడని చల్లని సేల
మాళిగలను ప్రస్తుతిస్తూ,
ఈ మధువును, చుక్కచుక్క,
రవ్వరవ్వా ప్రియురాలి
అధర సుధలా సేవిద్దాం,
లంఘిద్దాం ఆనంద మహాబ్ధిని.
పీపాలోనించి వంచుకొన్నది కాదు
మనం గ్లాసుల్లో నింపుకొన్నది మహాకావ్య మంజరులను
పిండి తెచ్చిన సారము,
అదంటే చాలా ఎంత
పరవశుణ్ణవుతానో చెప్పను
మాటలు చాలవు! ఆకాశగంగ కన్న
ఇదే నాకు యిష్టము.
వివేచనతో నాలాగే మీరూ
దీన్ని సేవించేటప్పుడు,

మీకోసం

ఒక్క విషయం మాత్రం
జ్ఞాపకం పెట్టుకోండి-
దేన్నీ లెక్కచెయ్యని కొండలు
పిండికొట్టే యవ్వన జవం,
వివేకపు చెలమ మనసులోని
చల్లదనాల సమ్మిశ్రణ మిది.
సంప్రదాయ మర్యాదను పాటిస్తూ
యీ విందులో మనం
స్వస్తిపాసం చేద్దాం మహానుభావు
లొక్కొక్కరి కోసం
అందరి బాధలు, అందరి ఆనందం
పంచుకొనటానికి ఎర్రని
ఈ మధువును గ్లాసుల్లో నింపుతాను,
అందుకే ఎత్తుతున్నాను ఈ కొమ్మును!
ఏళ్ళకేళ్లు మన భుజాలమీద మోసే
సాము, దించుకొన్నాము.
బరువులు, కొండలు,గుట్టలు ఎడారుల,
దాటి చాలా దూరమొచ్చేశాము
పచ్చని పొలంలా జీవితం
కళకళలాడుతున్న చోటుకు,
తీవ్ర సమరం మధ్యన మరణించిన
వీరులకు బాష్పసమాధి కడదాము.
చూస్తున్నారుకదా నెలవంక వంక
సోదరులంతా మీరు,
పెచ్చని నాచేత్తో గట్టిగా పట్టి
పైకెత్తిఉంచాము యీ కొమ్మును
ఎత్తయిన కొండలమీదుగా
లెక్కల గుర్రాలమీద పోతున్నాము
కదా మనము, గడచిన దూరంలో
కలిసిపోతున్నై అవి నలుసులు.
తళతళలాడుతున్న మీకళ్ళలో
కదిలాడే పాపనే చూస్తున్నాను,
నా మనస్సు మీమీదనే
లగ్నమై ఉన్నది
మీ సజల నేత్రాల నాకు
జీవిత భాష్యాలు
ప్రజలారా, పూజించదగ్గవాళ్లు మీరు,
నా కవితకు మీరే ఊపిరి.

* * *

ప్రపంచమంతా గాలించి
విలువైన గ్రంథాల్ని సేకరించి
తరచి చూశాక తెలిసింది
మన భూతలమే ఒక అముద్రిత
మహాకావ్యమని.
కొన్ని అధ్యాయాల శీర్షికలు
అతకటంలేదు

అనువాదం :
ఏల్చూరి సుబ్రహ్మణ్యం

కొన్ని అవమానకరంగా ఉన్నాయి
ఈ లోపాలను సవరించి మళ్ళీ
శుద్ధ ప్రతుల్ని సిద్ధపరిస్తే
ఎంత బాగుంటుందో!

* * *

మన కొండవాండ్లు ఉన్నారే
యింకా పిల్లకు
చిన్నచిన్న మల్లంలేనే
పంచ ప్రాణాలు,
పొలం పొలం మధ్య
హద్దులు గీసుకొని
గట్లు వేసుకుంటారు,
ఒక పెద్ద తుఫాను వస్తే
ఈ గట్లూ, పంటా సర్వం
తుడిచి పెట్టుకపోతాయి.
మన ప్రపంచానికి కూడా కొన్ని
సరిహద్దు లున్నాయి
ఒక్క వడగండ్లజాన కురిసి,
ఉరుము లురిమి
మెరుపులు మెరిసినప్పుడు,
ఇదెవరి పొలమని
అడుగుతాయా అట్లాంటివి-గట్లకెక్కడ
గండి పడ్డదన్న సమస్యే రాదు!

హాయిని గొల్పుతూ రక్షణ యిచ్చే హెక్సక్లోరోఫీన్ కూడిన బ్లూ సీల్ టాల్క్ వాడి చూడండి!

మన దేశము ఉష్ణాధిక్యత గలది కనుక, చెమటకు సంబంధించిన సమస్య అతి కఠినమైనది. చెమట పట్టడం చర్మముపైన సూక్ష్మజీవులు కలిగించే దుర్గంధమునకు దారి తీస్తుంది □ బ్లూ సీల్ టాల్క్ జల్లుకొంటే అది చర్మాన్ని సూక్ష్మ జీవులనుంచీ, చెడ్డ వాసనల నుంచీ కాపాడుతుంది...దీనికి కారణం బ్లూ సీల్ టాల్క్ హెక్సక్లోరోఫీన్‌తో కూడి వుండడం. హెక్సక్లోరోఫీన్ ప్రపంచమంతటా అంగీకరింపబడిన శరీర దుర్గంధ నివారిణి □ బ్లూ సీల్ టాల్క్ రోజంతా చక్కని కొలోన్‌వలె మీకు హాయిని గొలుపుతూ మీ చర్మానికి మృదుత్వం, రక్షణ యిచ్చి కాపాడుతుంది!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.తో స్థాపితము)

B-6591

చరణాంజలి

(శివ పేజీ తరువాయి)

"ఎక్కడోతుంటే, వద్దు అక్కా చేసే కెళ్ళుతా" అంటూ అరుగుల మీద కూర్చున్న సత్యం వైపు చూసింది. సత్యం మొహం త్రిప్పుకొన్నాడు సుజా బండిలో పొగిపోతూవుంటే సీత అన్నది. "నేమా వచ్చేదా అని మాటమాత్రంగా అన్నా అక్కర్లేదుటండి అని. సీత మొహంలోకి రస రుసా చూస్తూ "నీ బోటి చదువురాని మొద్దులకి తోడు నీడా అవసరం కాని ఊళ్ళు తిరిగి పనే మీ చెల్లెలికి స్టేషన్ దాకాతోడుకావాలా అన్నాడు సత్యం. సీత మొహం దించుకొని లోపలికి వెళ్ళిపోయింది.

సుజా బండి కనుచూపు పథం నుండి తొలగిపోయేవరకూ చూస్తూనిలబడ్డాడు. సత్యం వైపుచూడకుండా ఉండటానికి సుజాతల దించుకొని కూర్చుంది ఎంసుకో ఏదో తెలియని ఆవేదన హృదయాన్ని- సంక్షోభ పరచసాగింది. ఇంకెవరున్నారు నేను, కావాలనుకునే వారు? ఈ ఊరికో ఋణం తిరిపోయిందా? గనుక్కుమంది సుజా ప్రాణం. పూరికొంపలు, పోలాలు, పోలాలగట్ల వెంబడి తాడి చెట్లు-ఇవన్నింటినీ చూస్తూంటే-విడిచిపోతూవు,లే ఏదో అవ్యక్తమయిన బాధ ఆవరించినట్టనిపించింది. ఏమీటి జీవితం? ఏమీటి సంబంధ బాంధవ్యాలు? ఒకరి జీవితంలోకి మరొకరు ప్రవేశించటం-ప్రవేశించిన వాళ్లు చడీ చప్పుడూ లేకుండా నిష్క్రమించటం - ఏమీటి ఇదంతా?.

"అమ్మగారూ స్టేషన్ వచ్చింది దిగండి అన్నాడు బండివాడు. ఆలోచనల తీరలను తొలిగించుకొని అటూఇటూ చూసింది. సామాన్లు దింపించుకొని స్టేషనోకి ప్రవేశించింది. చాలా చిన్న స్టేషన్ అది. ఇంకా బుకింగ్ ఆఫీసు తెరవలేదు. బెడ్డింగ్ మీద కూర్చున్నది. రైలు రావటానికి ఇంకెంత సేపు పుందో అని ఆలోచిస్తోంది కాబుగారూ రైలు రావటానికి ఇంకెంత ఆలస్యం వుంది?" అడిగింది కాస్త దూరంలో కూర్చున్న పిల్ల మనిషిని. ఆ పెద్ద మనిషి సుజావైపు పరీక్షగా చూశాడు.

ఏమోనమ్మా ఏప్పుడు వస్తుందో చెప్పలేం! ఈపాటికి రావలసిందే. విమిషాలు, గంటలు ఆలస్యమయే రైళ్ళు ఈ రోజుల్లో తారీఖులను కూడాచెక్కు చెయ్యటం లేదు..." అని నవ్వాడు సుజాకి నవ్వొచ్చింది మళ్ళీ అందుకొని అన్నాడు "ఏం చెప్పమంటావమ్మా ఆంధ్ర దేశం యొక్క పరిస్థితి. రోజుమొత్తానికి [illegible] పోయేరైళ్ళు రెండేరెండు. [redacted] ఇక్కడ ఆగేది అయిదు నిముషాలు మాత్రమే. ఎక్స్ ప్రెస్ అసలే ఆగదు ఎందుకంటారు ఈ పరిస్థితి?...ఆంధ్రలోని నాయకులకి పంచాయితీ ఎన్నికలు, కోపరేటివ్ ఎన్నికల్లో తన్నుకోవటమే తప్ప కేంద్రం వరకూ పోవటం లేదు ఆంధ్రావనరైనా వెళ్ళి వాళ్ళతానికి పట్టినన్ని రోజులు పట్టగడ తిరిగి ఇంటికి రావటానికి"...

ఇతలోకి రైలుకూతవేసింది "అమ్మా మీరు తొందర పడవాకండి నేను జాగ్రత్తగా ఎక్కిస్తాను ఆ ...ఇంతకీ మీరు ఎక్కడికి వెళ్ళుటం?"

"హైద్రాబాదు"

"ఇంకేం... నేమా హైద్రాబాదు కే-మా అబ్బాయికి ఆ వూళ్ళో ఉద్యోగం" రైలు పొగలు వదుల్తూ స్టేషనులోకి వచ్చింది. ముసలాయన లోపలికెక్కి సుజాతనూ ఎక్కించాడు. అటూ ఇటూ వర్తుకొని కూర్చుంటూ ఉండగా రైలు ప్రయాణం సాగించింది.

"ఇంతకీ మీరు హైద్రాబాదులో ఏం చేస్తూ వుంటారు? చదువు కొంటూన్నారా?"

"లేదు ఓ కంపెనీలో పైపిస్టుగా పని చేస్తూన్నాను"

"మీ బావా-అమ్మ దగ్గర వుంటూన్నారా?"

"అతడు అదృష్ట వంతుడాలిని నాను అమ్మ నా చిన్నతనంలోనే పోయింది. నాన్న పదిరోజుల క్రితం మరణించారు-ఈ ఊళ్ళోనే".

తద్దయా కాపేపు మాట్లాడలేదు. మళ్ళీ ప్రారంభించాడు ముసలాయన "అయితే అంత పెద్ద పట్నంలో ఎలా వుంటూన్నారు?.

"ఒంటరిగా....."

ముసలాయన ఆశ్చర్యంగా సుజా మొహంలోకి చూశాడు. ముసలాయన ఆశ్చర్యానికి సుజా నవ్వుకొంది-రైలు వంతెన ఊళ్ళు దాటి పరుగెత్తుతోంది సుజా కిటికీలోగుండా చూస్తోంది. దృష్టి అటు ప్రకృతిమీదగానీ, ఇటు పరిస్థితుల మీదగానీ నిరిగ్గా నిలవటం లేదు.

"అమ్మా... ఓమాట అడుగుతాగానీ కోపం తెచ్చుకోకుండా చెపుతారూ? అన్నాడు ముసలాయన.

"అడగండి చెపుతాను" అంది సుజా నవ్వుతూ.

"ఏం లేదమ్మా.....మీ పెద్దవాళ్లు మీ పెళ్ళి విషయంలో ఆలోచించటం లేదా అని" సుజాత సిగ్గుపడ్డది.

"ఏముందండి మీకు తెలియని కారణం కట్నాల సమస్యే.

"అవునమ్మా.....నిజమే మార్కెట్టులో వస్తువుల ధరలు పెరుగుతున్నట్టే చదువుకొన్న వాళ్ళ ధరలు కూడా పెరుగుతున్నాయి. అదేంవిచిత్రమో కానీ వాడి జీవితానికి అదే సంపాదన అయినట్టు లేరం ఆడతారు కుదరక పోతే నిజంగా ఇంటి సంబంధాన్నైనా వదులుకొంటాడేమో కాని నయాపైసా తగ్గించుకోడు".

అవునన్నట్టుగా తలవూపింది సుజా. స్టేషన్లు వచ్చిపోతున్నాయ్. రాత్రి తొమ్మిది దాటింది. ఇంకా ప్రొద్దుగుంకక మునుపే పవళించిన ప్రయాణీకులు గురకలు తీస్తూ ఉన్నారు. కొంగజపం చేసే మునులే దొంగ నిద్రపోయే ప్రయాణీకులు ప్రతి స్టేషనో ఒకసారి లేచి ఇంత కాఫీయో టీ కూల్ డ్రింకో సేవించి మళ్ళీ పడుకొంటున్నారు. సుజాతతో వచ్చిన ముసలాయన ప్రక్కవాడిబుజ మీద వాలిపోతూ కునుకు తీస్తున్నాడు. సుజాకి ఇంకా నిద్రపట్టటం లేదు. గత రాత్రి నిత్యం ప్రయత్నించిన అమాయిత్య తలచుకోగానే వొళ్లు జలదరించింది ఎంత ప్రమాదం తప్పిపోయింది. ఏమిటో ఈ వింత ప్రపంచం? ఆడదానికి మారు పేరు సెక్స్ అనుకొంటారు! బావలకీ-మరదళ్ళకి మామగార్లకీ కోడళ్ళకి. మరుదులకీ వదినగార్లకి అన్నింటికన్నా హేయమైనది తల్లికీ-కొడుక్కీ-మధ్య అశ్లీల సంబంధాలు కలుపుతూఉంటారు. సుజాకి ఘటుక్కున ఇటీవల ప్రచయిత అత్తగార్లకీ-కోడళ్ళకీ మధ్యఉ డే తగాదాలకి కారణం అసూయి అని ఆ అమాయకే కారణం తల్లికీ-కొడుకుమీద ఉండే కోరిక అని ప్రకాసిన విషయం గుర్తొచ్చింది ఎంత విచారమైన ఆలోచన? మేధావి అని అనుకొనే మానవుడు ఇంత నీచంగా ఆలోచిస్తాడు అని పశువులు తెలుసుకొంటే ఏమనుకొంటాయి అని మనిషిని గురించి? అనుకొంది సుజా. ఏదో ఆలపనగా వుంది-నిద్రవస్తోంది కాని నిద్రపోతే కళ్ళపోతోంది. రమణమూర్తి-తట్టి లేపినట్టుగా కళ్ళు తెరిచింది. ఎవరూ లేరు బయటవెన్నెల కురుస్తోంది. వెన్నెలంటే రమణమూర్తికి ఎంతో యిష్టం "వెన్నెల-మల్లెపూలు ఈ రెండూ ఉంటే జీవితంలో ఇంకేమీ అక్కర్లేదు" అన్న రమణమాట గుర్తొచ్చింది. తన భవిష్య జీవితాన్ని వెన్నెల్లో రమణమూర్తి చరణాలకి సమర్పించుకోవాలని పించింది. అంతలోకి ఏదో అర్థంకాని భయం ఆవరించింది. ఏమిటది? ఉలిక్కిపడ్డది.

"పందమ్మ ఇంకా నిద్రపోలేదే? అడిగాడు ముసలాయన. లేతగానవ్వింది

"బాబూగారు ఆకలి వేస్తోందా?"

"ఆకలా...నీకు వేస్తోందా?"

"లేదు మా అక్కయ్య పూరీలు చేసి యిచ్చింది తింటారేమో నని"

ముసలాయన సుజా అమాయకత్వానికి మంచి తనానికి నవ్వుకొన్నాడు. సుజా టిఫిన్ కారియర్ తెరచి విస్తరాకులో రెండు పూరీలు కూర పెట్టి యిచ్చింది. తనూ రెండుపూరీలు పెట్టుకొంది టిఫిన్ ముగిసిన తరువాత కాఫీ యిచ్చింది. తనూ ఇంత త్రాగింది.

"అమ్మా కాఫీ టిఫిన్ అయింది యిక కాసేపు పడుకో-పన్నెండు కావస్తోంది

ముసలాయన మళ్ళీ కునుకు పాట్లు ప్రారంభించాడు. సుజా కిటికీకి తల ఆనించి కళ్లు మూసుకొంది. నిశిరాత్రి మడియలు కాలవాహినిలో కరిగిపోసాగాయి సూర్యోదయం అయింది. హైద్రాబాదు నగర చేరువులోకి పరుగెత్తుతోంది-రైలు. "అమ్మా...మన ఊరు రాబోతుందిలేవమ్మా" అన్నాడు. ముసలయాన సుజా కళ్ళు నులుపుకొని లేచింది సూర్యకిరణాల వెచ్చదనానికి రాత్రి చల్లబడ్డ జీవితం తిరిగి చైతన్యవంతమైంది.

ప్రయాణీలుఅంతా సామాన్లు హడావిడిగా సర్దుకొంటూన్నారు. సుజా పెట్టె బెడ్డింగ్-ఒ చోట పెట్టింది

"ఇంతకీ నేను మీ పేరు తెలుసుకోలేదు? అంది నవ్వుతూ"

ఫక్కున నవ్వి "అవునమ్మా-నేనూ అంతేగా-నా పేరు శేషగిరిరావు. షందిగుంటూరు హైద్రాబాదులో హిమాయత్‌నగర్ లోఉంటున్నాం. మా అబ్బాయికి సెక్రెటేరియట్ లో ఉద్యోగం".

"నా పేరు సుజాత యూనివర్సల్ కంపెనీలో స్టెనో - బర్కత్‌పురాలో ఇల్లు.

రైలు సికింద్రాబాద్‌లో ఆగింది. శేషగిరిరావు రెండు కాఫీలు తెప్పించాడు మరోపది నిమిషాల్లో నాంపల్లి చేరుకొంది రైలు అంతా హడావిడి ప్రయాణీకులు. పోర్టర్లు. కాఫీ టిఫిన్ వెండార్స్.

"అమ్మా నేను వెళ్ళవస్తాను - మీరు ఎలా వెళ్ళుతారు;"

"నేను టాక్సీలో వెళ్తాను. మీరు చాలా సహాయం చేశారు. వస్తానుబాబు గారు"

"మంచిదమ్మా- మళ్ళీ కలుస్తాను అంటూ శేషగిరిరావు వెళ్ళిపోయాడు సుజా టాక్సీ ఎంగేజ్ చేసుకొని వెళ్ళిపోయింది.

* * *

సుజా ఆఫీసు పోగానే రమణమూర్తి అర్జెంటుగా వెళ్ళవలసి వచ్చి పదిరోజులు శెలవు పెట్టాడాని తెలిసింది సుజాసు రీటా మీనన్. విశ్వేశ్వరరావు పరామర్శించారు, ప్రతివాళ్ళ పలుకరింపునకూ సమాధానంగా కంటతడి పెట్టుకొంది. రమణమూర్తి ఎందుచేత తనకి ఉత్తరం ముక్క వ్రాయలేదో అర్థం కాలేదు. కనీసం కబురు కూడా పంపలేదు. సుజాకి మనస్సు బాగా లేదని ఎక్కువ పని యివ్వద్దని విశ్వేశ్వరరావు ఉత్తరువులు జారీ చేసాడు.

మరో నాలుగు రోజులు గడిచినయ్. ఓ పెద్ద కట్టబుక్ పోస్టు ఉత్తరాలు-ఒక ఉత్తరం ఆఫీసుకు వచ్చి యస్.ఆఫీసు ప్యూన్ ఉత్తరంసుజాకియిచ్చాడు. ఎవరిదో కొత్త దస్తూరి పెపు చేస్తూవున్న ఉత్తరం ప్రక్కకిపెట్టి తనకొచ్చిన కవరు చింపింది.

విశాఖ
5-6-66.

చిరంజీవి సుజాతాదేవిగారికి.

ఆశీస్సులు.

నేను మీకు అపరిచితుడ్ని నేనురమణమూర్తి తండ్రిని వాకు వాడు ఏకైక కుమారుడు.

ఈ జాబు మీకు ఎలా వ్రాయాలా అని చాలా సార్లు ఆలోచించాను. కానీ విషయం చెప్పక తప్పదు కనుక వ్రాస్తున్నాను

నాకు ఓ బాల్య స్నేహితుడున్నాడు ఆయన ప్రస్తుతం యిక్కడఇన్‌కంటాక్స్ ఆఫీసరు. అతనికి భార్యనివాహం అయిన రెండు సంవత్సరాలకే ఆడశిశువుని కనిన మూడు నెలలకు చనిపోయింది. రమణమూర్తి తల్లి వాడిచిన్న తనంలోనే పోయింది నా స్నేహితుడు భార్యా-వా భార్యా-రమణమూర్తికి కవితనిచ్చి వివాహం చేయ్యాలని కోరుకొన్నారు. స్వర్గస్థులైన వారి కోరికను మన్నించటం మా ధర్మమని భావిస్తున్నాము. అందుచేత కవితకి-రమణికి వివాహం నిశ్చయించాము. మీరూ-రమణమూర్తి ప్రేమికులని వివాహం చేసుకోవాలని అనుకొన్నారని రమణ మాకు చెప్పాడు కానీ రమణ కోరికను నిరాకరించాను. కారణం? మీ మంచి తనం మీద వాకున్న నమ్మకం. ప్రేమికి గీటురాయి త్యాగం! వివాహం కాదు.

ఇంతకన్నా ఇంకేమీ వ్రాయలేను. నన్నూ-రమణినీ క్షమించండి. భగవంతుడు మీకు మేలు చేయుగాక.

మీ శ్రేయోభిలాషి
విశ్వనాథం

మజాజాబుచదవటంపూర్తిచేస్తుండగానే ఆఫీసుప్యూన్ వెడ్డింగ్ కార్డ్ యిచ్చాడు "అమ్మగారు రమణమూర్తిగారి పెళ్ళి అండి" అన్నాడుసుజాజవాబుచెప్పలేదు కైపు మీదన్ మీద వాలిపోయింది. చేతిలోనుంచి ఉత్తరం జారిపోయింది. కిటికీగుండా వీస్తున్న గాలికి ఆ ఉత్తరం ఎగిరి రోటా గదిలోకి పోయింది.

(ఇంకా ఉంది)

మధురభాష 'ఆంధ్రం'

స్వస్థానవేష భాషాభిమతాః
సన్తోరస ప్రలుబ్ధధియః
లోకే బహుమన్యన్తే వైకృత
కావ్యాని చాన్యపదహాయ!

అను నట్లు ప్రతివారికి తమ స్వస్థాన వేషభాషాభిమతములందుమిక్కుటమైన గౌరవాదరాభిమానములుండుట సహజమగు విషయము. ఆంధ్రదేశము నందంతేగాక భాషా విషయమునందు "దేశ భాషలందు తెలుగు లెస్స" అను నట్టి విఖ్యాతమైన కీర్తిగలిగి నాటినుండి అదొక నానుడిగా పర్వడియున్నది. ఇట్టి నానుడి వినగనే దేశ భాషలన్నిటికంటెను తెలుగు శ్రేష్ఠమైనదా? అను ప్రశ్న ఒక్కవేళ యెవరికైనను గలుగవచ్చును. మొదటిది దేశం మొత్తమున యీ భాష మాట్లాడు జనము. భారత దేశపు జనాభా లెక్కల వనుసరించి చూచిన 3 1/2 కోట్ల పైబడిన తెలుగు వారిచే మన భాష మాటలాడబడుచున్నది. ఇంతటి సంఖ్య భారత దేశమందు గల మరి యే భాషకునులేదు. కనుక యిది లెస్స యగును.

తేరాల
సత్యనారాయణశర్మ

తెలుగు ప్రాచీనత

క్రీ. శ. ఆరవ శతాబ్దియందులభించినట్టి శాసన వాఙ్మయము ననుసరించి తెలుగు గూడా 'లిపి' గల యొక ప్రాచీన భాష యని చెప్పవచ్చును. అయినను 11వ శతాబ్ది వరకు మనకు లిఖితమైన వాఙ్మయ మేదియు గానరాలేదు. రాజరాజు చలువవల్ల-నన్నయగారి ప్రజ్ఞవల్ల భారతేతిహాసము ఆంధ్రీకృతమైనది. తెలుగున తొలిసారిగా కావ్యభాష జనించినది. తెలుగున యిట్టి సత్తువగలుగుట, అది నన్నయను వరించుట యీ భాషా చరిత్రలో సామాన్యమైనదిగాక ఒక దివ్యఘట్టమనిపించును. భాష యనగా నేమి? తరచిన జనులు మాటలాడునది భాషయని చెప్పదుము. గాని అంత మాత్రమున అది సంపూర్ణముగాదు. ఆ భాషకొక లిపి, ఆ లిపి వ్రాయుటకొక సాధనత అందలి సాహిత్య విశేషములు గలది పూర్ణమైన భాష యగును.

భారతాంధ్రీకరణతో తెలుగు కావ్య భాష పూర్ణమై అవిచ్ఛిన్నముగా దాని వికాసము నేటివరకును సాగుచు శాఖోపశాఖలై వర్ధిల్లుచున్నది. ఇది గర్వకారణము. కవిత్రయముచే భారతము పూర్తి గావించబడెను. రాజకవి నన్నయ చోడుడు, శ్రీనాథ, పాలకురికి, నాచన, పోతనాదుల వలన మహాకావ్యములు తెలుగు భాష నలంకరించినవి. విశేషించి "నైషధం విద్వదౌషధం" అను ఖ్యాతి సహితమార్జించినది. గనుక వీరి కవనమే మధురమో యీభాషయే మధురమో మీ రూహించవలయును.

(మిగతా 6వ పేజీలో)

6%

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు బాండ్లు, 1979

రు: 200 లక్షలు

(వడ్డీ, అసలు చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ నిచ్చింది)

ఇండియన్ ట్రస్ట్స్ చట్టం ప్రకారం యీ బాండ్లు ట్రస్టీ సెక్యూరిటీలుగా వుంటవి. మరియు ఇన్సూరెన్స్ చట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం అవసరాలకు కూడా సెక్యూరిటీలు ఆమోదించబడినవి

ఇచ్చే ధర: 98.00 శాతం

23-10-1979 అక్టోబర్ 23కు విడుదల చేయబడును.

చందాలు, నగదు లేదా చెక్కుల రూపంలో 23-10-67 నుండి తీసుకోబడును, అయితే సుమారు: 200 లక్షలు చందా పూర్తయిన వెంటనే, మరియు ఏ విధంగానైనా 23-10-67తో చందాలు తీసుకొనుట ముగించబడును.

దరఖాస్తులు (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు పనిచేయుచున్న చోట్ల మరియు బొంబాయి, మద్రాసులలోను (బి) ఢిల్లీ, కలకత్తా బెంగుళూర్ లలోను మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు పనిచేయని ప్రదేశాల్లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను (సి) పైన పేర్కొన్న ఎ మరియు బి లు పని చేయని ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ సబ్ రిజిస్ట్రీలలోను తీసుకోబడును

ఇచ్చే నిబంధనల తెల్పు ప్రకటన కాపీలు మరియు దరఖాస్తు ఫారాలు పైన తెల్పిన కార్యాలయాలన్నిటిలోను మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రీలలోను మరియు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అన్ని కార్యాలయాలలోను లభిస్తాయి

దీపం వెలుగలేదు

(శివ పేజీ తరువాయి)

మదు!" బాధా పూరిత భావాలతో ప్రశ్నించింది జయ.

"అది ప్రకృతి సిద్ధమైనది జయ! ఆ మార్గాన్నమనరించి నవుడే అలౌకికమైన ఆనందాన్ని అనుభవిస్తాము," గంభీరంగా జవాబిచ్చాడు మధు

నిగ్రహాన్ని కోల్పోయింది జయ. వెల్లుబుకి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక అతని వొళ్లో వాలిపోయి. "నన్ను క్షమించి. నా ప్రార్థనను అంగీకరించలేవా మధూ?" అంటూ దీనాతి దీనంగా వేడుకుంది.

ఆమెను లేవనెత్తి తనఅక్కున జేర్చుకొని. "నాకు తెలుసు జయా! నీ హృదయం. నిన్ను విడిచి ఉండడమనే విషయం ఎంత దుర్భరమో పూహించ లేకుండావున్నాను నిన్ను నా హృదయరాణిగా గౌరవిస్తాను. హృదయి దేవతగా ఆరాధిస్తాను. కాని, మానవుడినై జన్మించి నందుకు యీ లోపభూయిష్ఠ సమాజాన్ని కాదనలేక పోతున్నాను," అన్నాడు మధు అశ్రుత ప్రణయనాలతో

అతని హృదయం బాధగా మూల్గింది కన్నీటి ధారలు జయ కురులను తడుపుతున్నాయి. ఒక్కక్షణం తరువాత. .....జయా! అస్తమిస్తున్న సూర్యుని సాక్షిగా చెపుతున్నాను; ఒక వేళ నాకు వివాహమనేటూ జరిగినే అది నీతోనే. భగవంతుడు మనగ్రహించాలని అనుక్షణం ప్రార్థిస్తాను జయా. అని అన్నాడు మధురాధరాలను తనవి తిరచుంబించాడు. జయ దీర్ఘంగా నిట్టూర్చి హృదయభారాన్ని కొంతతగ్గించుకొని అనుదించింది. తన అతరంగమందే. తమ ప్రేమ సాఫల్యత కొరకు అస్తమిస్తున్న సూర్యునికి మ్రొక్కుకుంది.

దినకరుడు తన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా ముగించుకొని కర్మయోగిలా పశ్చిమ బుధిన మునిగాడు.

జయా మధు భారంగా అడుగులేసు గృహోన్ముఖులయ్యారు.

* * *

మధూ

నిన్నే విధంగా సంబోధించాలో అర్థం కావడంలేదు సంబోధనలో భేదవున్న. ఎల్లప్పుడు నీ పవిత్రమూర్తిత్వం ముందు నా హృదయం మోకరిల్లుతుంది...ఎతో ధైర్యాన్ని కూడగట్టుకొని యీ లేఖ వ్రాస్తున్నాను నీ మనోస్థైర్యధైర్యాలు నాకు తెలుసు. ఎట్టి విద్యుద్ఘాతానికైన నీ మనస్సు తట్టుకొంటుంది. నీనుండే మనోస్థైర్యాన్ని గహించి యీ లేఖ వ్రాయడానికి పూనుకొన్నాను. నాకు తెలుసు నీవీ లేఖను చూసి ఆశ్చర్యపడవని

మదు! నీవు చెప్పింది అక్షరాల నిజమయింది. సమాజం ఎంత బలవత్తరమైందో యిప్పుడర్థమైంది తెలుస్తూవుంది సంఘం కంటే పరిస్థితుల ప్రాబల్యం అధికం. ఎంతటి మహోన్నతుడైన ఎంతటి మహాశయుడైన పరిస్థితుల ప్రభావానికి తలొగ్గవలసిందే

నా ఆశలన్నీ నిష్ఫలమయ్యాయి అబలగా పరిస్థితులకు బానిసనయ్యాను నా అభ్యుదయ భావాలు వ్యర్థమయ్యాయి.

అమ్మా, నాన్న నా వివాహాన్ని నిశ్చయించారు. వారి మాటను కాదన లేకపోయాను. అదేదో ప్రాజెక్టులో అసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్నారు. వారు అబ్బా! మధూ.....పరిస్థితుల కరాళహస్తాలు నా గొంతునులిపేశాయి నా జీవిత కుసుమాన్ని వాడింపజేశాయి.

నన్ను క్షమిస్తావు కదూ! అవును. నీవు తప్పకుండా నన్ను క్షమిస్తావనే నమ్మకంతోనే నీకీ లేఖ వ్రాస్తున్నాను నీవు నా పెళ్ళికి వచ్చి నన్నాశీర్వదించాలని కోరుకుంటున్నాను. నాకు తెలుసు మధూ! అదెంత దుర్భర విషాదపరిస్థితో నీ హృదయాగ్ని పర్వతం బ్రద్ధలవుతుంది; లావాలయిలెవ్వెడుతుంది. కాని వాటిని కప్పేస్తుంది నీ మనోనిబ్బరం

నీ పవిత్రమూర్తికి ఒక్కసారి నమస్కరించాలని వుంది. నీ అమృతమయ ఆశీర్వాదాన్ని పొందాలని వుంది తప్పకుండా వస్తావు కదూ! నీ రాకకై వేయి కళ్ళతో ఎదురు చూస్తూ.

నీ క్షమాభ్యర్థి
"జయ"

లేఖను అపాంతంగా చదివిన మధు దీర్ఘంగా నిట్టూర్చాడు.

* * *

మధూ!

ఆరు వేలల తరువాత నీకీ లేఖ వ్రాస్తున్నాను. దురదృష్ట రాత్రి యినుప హస్తాలు. నా జీవితాన్ని నుజ్జుపిచేశాయి సుఖంగా సాగిపోతున్న నా జీవిత మార్గం మలుపుతిరిగింది నాజీవిత కళ చక్రం గాడి తప్పింది నా బదవ తనం మంటగలసింది. నా పసుపుకుంకుమలు చెరిగిపోయాయి. నా కన్నీరు ఇంకిపోయింది. హృదయం మూగపోయింది. జీవన వీణ తెగి అస్వరాలు పలికింది. హోరుగాలికి జీవన జ్యోతి ఆరిపోయింది ఇక మిగిలింది. కేవల ప్రతిమ

వారు ప్రాజెక్టువద్ద సమాదానికి గురియై యీ లోకాన్ని వీడిపోయారు గడచిన సూక్ష్మకాలం జీవన్మృతిగా మిగిలింది.

ఇట్లు
"జయ"

మధు యీ లేఖనుచూసి నిశ్చేష్టుడయ్యాడు. హృదయంలో డైనమైట్లు పేలాయి ఆలోచనలు స్తంభించాయి. కన్నీటి చుక్కలు అక్షరాల్ని తడిపేశాయి. కొంతసేపటికి తేరుకొని దీర్ఘంగా ఆలోచించి లేఖ వ్రాయడానికి పూనుకొన్నాడు. స్థిర సంకల్ప జ్యోతి అతని ముఖ మండలంపై దేదీప్యమానంగా వెలుగుతోంది.

ప్రియమైన జయకు.

ఈవిధంగా సంబోధిస్తున్నందుకు నీకు బాధ కల్గవచ్చు. మానవ జీవితాలు సుడిగుండాల వంటివి. ఎన్నెన్ని కాపలను యీసుడి గుండాల్లో లయింపజేయాలో పూహించరానివి. అనుకున్నవి జరిగినట్లయితే మానవునిగ సుగుడకింకేముంది. సంభవాలనుకున్నవి అసంభవాలుగను అసంభవాలను కున్నవి సంభవాలుగను సంభవిస్తూ వుంటవి. వీటన్నిటిని ధైర్యంతో ఎదుర్కొనడమే మానవుని ధర్మము.

జయా! నిన్ను నాహృదయ దేవతగా ఆరాధిస్తున్నాను ప్రతిక్షణం నీరూపు నామదిలో మెదుల్తూవుంది. కాని, పరిస్థితుల ప్రభావమువల్ల నీవు నాకు దూరమయినావు నీవు అమాయిత పుష్పములే కావచ్చు. కాని, నీహృదయం పవిత్రమైనది. నీవ గీకరించినట్లయితే నిరిభ్యంతరగా నిన్ను నేను స్వీకరిస్తాను నీ నుంచి తిరిగి తిలకించిద్ది. నీజీవన ప్రమిదలో చమురుపోసి నీ జీవన జ్యోతిని వెలిగించి, చూసి యానందిస్తాను.

నేను మరో రెండురోజుల్లో అక్కడికి వస్తాను.

ఇట్లు
నీ
"మధు"

ఈలేఖను చూసి జయ ఆనందాశ్చర్యాలతో మునిగి తేలింది. అతని మహోన్నతాశయానికి, వినిర్మలహృదయానికి ఆమె హృదయమునందే అంజలి ఘటించింది. కాని, ఒకవైపు ఆమెలో ప్రాచీన పాతివ్రత్య భావాలు మేల్కొంటున్నాయి. ఉత్తమోత్తమ పవిత్రతా రక్తమామెలో ఝరిస్తూవుంది. విషమ సమస్యనుండి తేరుకోలేక పోయింది. సంఘ ధర్మాన్ని విస్మరించి, హృదయ పూర్వకంగా అప్పుడిస్తున్న త్యాగిని కోరాలా? లేక సర్వ సుఖసంతోషాలను కాలదన్ని. పవిత్ర పాతివ్రత్య సంప్రదాయాన్ని పాటించి, యీలోకాన్నే విడిచి పోవాలో నిర్ణయించుకోలేక పోయిందామె హృదయం హే! భగవాన్, ఎందుకిట్టి విషమ పరిస్థితిలెచ్చి పెట్టావని వాపోయింది.

* * *

ఇది చివరిరాత్రి మధు వచ్చేది రేపు ఉదయమే ఇక కొన్నిగంటలలో మళ్ళీ తన జీవనజ్యోతివెలుగుతుందా? ఏమో! ఈ ఘడియలోనే నిర్ణయించుకోవలసి వుంది ధర్మాధర్మ మార్గాలు పేళ పేళ మంటూ విరిగిన శాఖవృక్ష శిఖరానికి ఉలిక్కి పడింది జయ. ప్రక్క మీదనుండి లేచి కిటికీ తెరిచింది. ధర్మాధర్మాల్ని పాపపుణ్యాల్ని. మంచి చెడు లన్నింటిని తన పమిటచాటువ దాయడానికి ప్రయత్నిస్తుంది ప్రకృతి విపత్ల బాధామయగాధను విని. హృదయాని కత్తుకొని విలపిస్తున్నట్లుంది తన హృదయ స్వాంతనను ప్రకృతి మాతకు విప్పి చెప్పి. పూరుట పొదాలని తహ తహ లాడుతోంది. జయ హృదయం శాశ్వతానందాన్ని అనుభవించాలని ఆత్మృతపడింది. సుదీర్ఘ హస్తాలను చాచి ఆహ్వానించింది ప్రకృతి సుదృఢ నిశ్చయంతో. అమరానందాన్ని పొందాలని పరుగెత్తింది. ఆకాశంలో విజయదుందుభులా గర్జించాయి మేఘాలు మెరుపు మెరసి, పేళ పేళ మంటూపడిన దొక్క పిడుగు ప్రకృతి మాత జయను తన ఒడిలోకి తీసికొని ఊరడింపజేసింది. ఆరిన దీపం మళ్ళీ వెలగ లేదు.

ధూతపాపేశ్వర్

ద్రాక్షాసవము

స్పెషల్

24 గంటలూ శక్తినిచ్చే అద్వితీయమైన తయారు

అశ్వగంధము, సరస్వతి వంటి గుణకారియైన మూలికలయొక్క పౌషధములతో పుష్టికరమైనదిగా చేయబడిన ద్రాక్షాసవము స్పెషల్ మంచి ఆరోగ్యమును, యవ్వనవంతమైన శక్తిని రగిలియించుటలో సాటిలేనిది.

రమ్మని రుచి * ఆహ్లాదకరమైన తమ్మదనము * నవోత్సాహమునిచ్చేటానిక్ * నేరే కొనండి * పెద్ద తెమిస్టులు అందరి వద్దా లభిస్తోంది.

ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

పన్వేల్ – బొంబాయి

ధూతపాపేశ్వర్ మందులు ఆయుర్వేద ఔషధములలో విశిష్టమైనవి.
పేరుగాంచిన ధూతపాపేశ్వర్ మందులు —
మైరొలేక్స్ * షిలప్రవంగ్ * స్వమాల * అశోబోన్

అమ్మకం

నగరానికి 14 మైళ్ళ దూరంలో మహాబూబ్‌నగర్ రోడ్ పైన 12 ఎకరాల భూమి అమ్మకానికి గలదు దీనిలో ఒక ఇల్లు డీజెల్ ఇంజన్ మరియు పంపు అమర్చిన పెద్ద బావిగలదు. ప్రధాన తోటల పెంపకానికి తగియున్నది. సంప్రదించండి: ధరమ్‌చంద్ అగర్‌వాల్.

ఫోన్: 41847

(A.A.)

ఎస్సోసాండర్డు ఈసరన్ ఇన్ కార్పొరేషన్

ఫోస్టు బ్యాంగ్ 6
2538 రాష్ట్రపతిరోడ్
సికింద్రాబాద్

తెలంగాణ అనంతపూర్ కర్నూలు, రాయ్‌చూర్, బళ్లారి జిల్లాలలోని మా మార్కెటింగ్ ప్రాంతాలలో ట్యాంకులు పంపులు స్థాపించుట నిర్వహించుట అగు వాటికోసమే నిర్వహణ. రిపేరీ పనులు. కొద్దిపాటి నిర్మాణపు పనులు ఒక సంవత్సరకాలానికోసారి కంట్రాక్టు పద్ధతులపైన నిర్వహించుటకు ఉద్దేశ్యం గల కంట్రాక్టర్లు లిఖిత పూర్వకమైన దరఖాస్తులపైన 31-10-67 లోపు పైన తెల్పిన అడ్రసు నుండి టెండర్